క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పీఆర్కే ఆర్థికసాయం



పీఆర్కే పెద్ద మనసుతో చేసిన ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ముస్లిం నాయకులు

మాచర్ల: పట్టణంలో 28వ వార్డుకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు వెల్డింగ్ షంషీర్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి చలించిపోయారు. షంషీర్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సోమవారం ముస్లిం నాయకులకు రూ. 50వేల ఇచ్చి వెంటనే షంషీర్‌కు అందించాలని ఆదేశించారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, షేక్ సద్దార్, నాగూర్, షరీఫ్, కిజర్, గౌస్, మణి పీఆర్కే అందించిన నగదును షంషీర్ బంధువులకు అందించారు.

మా బంగారం ఇప్పించండి

చైతన్య గోదావరి బ్యాంకు ఎదుట బాధితుల వంటావార్పు

బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులతో మాట్లాడుతున్న సీఐ సురేష్

దొడ్లేరు(క్రోసూరు): దొడ్లేరు గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో రెండేళ్ల క్రితం జరిగిన బంగారం స్కామ్ కేసులో బాధితులు సోమవారం ఆందోళన చేశారు. బ్యాంకు ఎదుట వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. తమ బంగారం ఇప్పించాలని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 500 మంది ఖాతాదారుల్లో 320 మందికి మాత్రమే గతంలో బ్యాంకు నష్టపరిహారం చెల్లించిందని, ఇంకా 180 మంది గురించి పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. దీనిపై గత ఏడాది సెప్టెంబర్‌లో బాధితులు ఆందోళన చేసినా ఫలితం లేదు. దీంతో సోమవారం బాధితులు బ్యాంకులోకి అధికారులను వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. బ్యాంకు ఎదుట వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న క్రోసూరు సీఐ పి.సురేష్ ఘటనా స్థలానికి వచ్చి బాధితులతో మాట్లాడారు. మార్చి ఆఖరులోపు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

- అదనపు ఎస్పీ సంతోష్
- జిల్లా పోలీసు గ్రీవెన్స్‌కు 43 ఫిర్యాదులు

నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యమిచ్చి త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ జేవీ సంతోష్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల వద్ద 43 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదునూ గడువులోగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ సంతోష్‌ను కలిసి తమ సమస్య చెప్పుకుంటున్న బాధితులు

జిల్లా పోలీసు గ్రీవెన్స్‌కు తరలివచ్చిన ప్రజలు

ఏటీఎం కార్డు కాజేసి రూ.57 వేలు డ్రా చేశాడు

గతేడాది జూలై 27న ఏటీఎం దగ్గరకు వెళ్లా. డబ్బులు తీయటం తెలియక పక్కనే ఉన్న వ్యక్తిని అడిగాను. సదరు వ్యక్తి రూ.10 వేలు తీసిచ్చాడు. నాకు తెలియకుండా కార్డును కాజేసి రూ.57వేలు విత్‌డ్రా చేశాడు. ఆ వ్యక్తిని గుర్తించి డబ్బులు అడగగా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడు.

– సోము వెంకటేశ్వర్లు, మేళ్లవాగు, బొల్లాపల్లి మండలం

ఆస్తి జోలికొస్తే చంపుతా అంటున్నాడు

నా భర్త చనిపోయిన వెంటనే నా భర్త సోదరుడు నాకు దక్కాల్సిన ఇంటిని, పొలాన్ని ఆక్రమించుకున్నాడు. వెళ్లి అడగగా కొట్టి, తిట్టి అస్తి విషయానికి వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడు. ఆయనపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండి.

–దాసరి జ్యోతి, దొడ్లేరు, బెల్లంకొండ మండలం

వాట్సాప్‌లో అసభ్య సందేశాలు పెడుతున్నారు

నా నాలుగో కుమార్తె విజయలక్ష్మి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. ఆమెకు, అల్లుడికి మనస్పర్థలు ఉన్నాయి. దీంతో మమ్మల్ని, నా కుమార్తెను అసభ్యంగా తిడుతూ కొందరు వాట్సాప్‌లలో సందేశాలు పెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిందితులపై చర్యలు తీసుకోండి.

–రుద్రపాటి వెంకటకోటమ్మ, చాగంటివారిపాలెం, ముప్పాళ్ల మండలం

నా డబ్బులు ఇప్పించండి

అవసరానికి నరసరావుపేటకు చెందిన కె.కృష్ణ నా వద్ద నుంచి రూ.30 వేలు తీసుకున్నాడు. ఆ డబ్బుల విషయమై కృష్ణ ఇంటికి వెళ్లి అడుగగా కొట్టి చంపుతానని బెదిరిస్తున్నాడు. నాకు ప్రాణహాని ఉన్నందున చట్టపరంగా అతనిపై చర్యలు తీసుకొని నాకు డబ్బులు ఇప్పించండి.

––చుండూరు కృష్ణమూర్తి, చిలకలూరిపేట

డబ్బులు తిరిగి ఇచ్చినా వేధిస్తున్నాడు

గతంలో వి.వెంకటేశ్వరరెడ్డి వద్ద రూ.2లక్షలు అప్పుగా తీసుకొని తిరిగి ఇచ్చాను. సమయం అయిన ప్రామిసరీ నోటు తన వద్దనే పెట్టుకొని డబ్బులు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నాడు. అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండి.

– మెట్టు కోటిరెడ్డి, చిరుమామిళ్ల, నాదెండ్ల మండలం

స్టేడియంలో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నరసరావుపేట రూరల్: జిల్లా నాన్ మెడలిస్ట్ ఓపెన్ ఇన్విటేషన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సత్తెనపల్లి రోడ్డులోని స్టేడియంలో సోమవారం నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. రెండు విభాగాలలో పోటీలను నిర్వహించారు. పట్టణ విభాగంలో 25టీమ్‌లు, మెన్స్ డబుల్స్ విభాగంలో 15 టీమ్‌లు పాల్గొన్నాయి. హోరాహోరిగా పోటీలు సాగాయి. మెన్స్ డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతిని ధనూష్, కార్తీక్, ద్వితీయ బహుమతిని రవితేజ, ప్రణయ్, తృతీయ బహుమతిని లిబ్నీ, హుస్సేన్, నాలుగో బహుమతిని ఖాదర్, జాయ్‌కుమార్‌లు గెల్చుకున్నారు. విజేతలకు నగదు బహుమతితోపాటు షీల్డ్‌లు అందజేశారు. పోటీలను స్టేడియం షటిల్ కోర్ట్ నిర్వాహకుడు డి.పరమేష్, జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రామకృష్ణలు పర్యవేక్షించారు.

SOUTH INDIAN Bank

బి సౌత్ ఇండియన్ బ్యాంక్: రీజినల్ ఆఫీస్ హైదరాబాద్
నం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాన్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్ – 500009.

Ref:- RO-HYD/REC/GEN/0559/2024-25 తేది: 27.01.2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

	రుణగ్రహీతలు
1	**శ్రీ మువ్వా దుర్గా ప్రసాద్,** (ప్రొపైటర్ – M/s. విజయ దుర్గా ఆగ్రో), ఫ్లాట్ నం.5డి, పైన్ ఉడ్ అపార్ట్‌మెంట్, 1వ లైన్ రాజేంద్రప్రసాద్, గంటూరు, ఆంధ్రప్రదేశ్ -522006. **మరియు:** 5-87-60/1, 5వ లైన్, చంద్రమౌళి నగర్, గంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **మరియు:** ఫ్లాట్ నం.402, సాయి విజయ హోమ్స్, 2వ లైన్, రత్నగిరి నగర్ కాలనీ, పలకలూరు రోడ్, గంటూరు, ఆంధ్రప్రదేశ్ -522006. **మరియు:** ఇంటి నం.4-23-17, సంజీవ్ గాంధీ కాలనీ, మెన్స్ మెడికల్ కాలేజీ ఎదురుగా, అమరావతి రోడ్ గంటూరు, ఆంధ్రప్రదేశ్ -522002.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ గంటూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టిన దిగువ వివరించబడిన స్థిరాస్తి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినదని, పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారంటార్(ల) నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ గంటూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు చెల్లించవలసిన బకాయి 31-12-2024 నాటికి M/s. విజయ దుర్గా ఆగ్రోస్ ఖాతాలో రుణ నదుపాయాలకు సంబంధించి మొత్తం రూ.46,59,495.28 (నలభై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)తో పాటు దానిపై భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు మొత్తం రికవరీ చేయడానికి నదరు అస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" ప్రాతిపదికన", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" నిబంధనపై **17.02.2025**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అస్తి యజమాని పేరు	శ్రీ మువ్వా దుర్గా ప్రసాద్
	స్థిరాస్తి వివరణ
	SRO గుంటూరు వద్ద డాక్యుమెంటు నం.3208/2019గా నమోదు చేయబడిన సేల్ డీడ్ తేది: 02-04-2019లో మరింత పూర్తిగా వివరించిన మువ్వా దుర్గా ప్రసాద్ పేరున ఉన్న, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, తాలుకా & జిల్లా మరియు రెడ్డిపాలెం గ్రామపంచాయితీ, డి.నం. 262, ఫ్లాట్ నం.18,19లోని 400 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్య వాటా భూమి 40 చ.గజాలతో కలిపి కామన్ ఏరియాలు మరియు నదుపాయాలలో హక్కులతో సహా బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో పాటు) 1140 చ.అ. (నుమరుతో "శివ గంగ హోమ్స్"గా పిలువబడుచున్న బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తులో నం.502 గల ఫ్లాట్ మరియు దానిపై అన్ని ఇతర అనుబంధ హక్కులు & అభివృద్ధి చేసిన వాటి యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.20 గల మైనేని అస్తి, తూర్పు: తియ్యగూర అంజిరెడ్డి అస్తి, దక్షిణం: ఫ్లాట్ నం.17, పశ్చిమం: రోడ్, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, తూర్పు: ఖాళీ, దక్షిణం: ఈ ఫ్లాట్ నం.501 మధ్య లిఫ్ట్, ఉమ్మడి మెట్లు మరియు కామన్ కారిడార్, పశ్చిమం: ఖాళీ.
స్వాధీనత స్వభావం	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	రూ.34,20,000/- (ముప్పై నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానా (EMD)	రూ.3,42,000/- (మూడు లక్షల నలభై రెండు వేల రూపాయలు మాత్రమే) బయానాను 16.02.2025న లేదా ఆలోగా సా.4.00 గం. లోగా దాఖలు చేయాలి
బిడ్ పెంపుదల మొత్తం	రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం తేది మరియు సమయం	17.02.2025న ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు 5 నిమిషాల అనులిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)
బ్యాంకుకు తెలిసిన తాకట్టు రుణభారాలు	లేవు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్‌సైట్ అంటే www.southindianbank.com వెబ్ పోర్టల్‌లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. వివరాలు https://bankauctions.in లో కూడా లభిస్తాయి. అస్తి తనిఖీకి సంబంధించి ఏదేని తదుపరి నష్టీకరణ, ఇ-వేలం నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలు కోసం సంప్రదించండి: సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, 09000297130/ 08712334455

తేది: 27.01.2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ (లీఫ్ మేనేజర్)

జగనన్న పాలనలో బీసీలకు సముచిత ప్రాధాన్యం

ముదిరాజ్ సంఘ నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ఎంతో ప్రాధాన్యం కల్పించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విడదల రజిని చెప్పారు. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ణ వెంకటనారాయణ స్థానిక ముదిరాజ్ సంఘ నాయకులతో కలసి సోమవారం పట్టణంలో రజినిని ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడదల రజిని మాట్లాడుతూ

మాజీ మంత్రి విడదల రజిని

ప్రతి బీసీ కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను వైఎస్ జగన్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో బీసీలు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

వెలుగు వీఏవోల సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట: వీఏవోల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏపీ వెలుగు వీఏవో (యానిమేటర్ల)ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ వీఏవోల సమస్యలపై సర్కారు నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. సీఐటీయూ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి హనుమంతరెడ్డి మాట్లాడుతూ వీఏవోలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని పేర్కొన్నారు.

నేడు జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన ప్రారంభం

రెంటచింతల: ఫిబ్రవరి 2న నిర్వహించనున్న స్థానిక కానుకమాత చర్చి 175 వజ్రోత్సవ తిరుణాళ్లను పురస్కరించుకుని మంగళవారం నుంచి జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన ప్రారంభం కానుందని కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. దీనికోసం సర్వం సిద్ధమైందని వివరించారు. స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే ఎద్దుల యజమానులకు, రైతు సోదరులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. ప్రతి విభాగంలో 9 బహుమతుల చొప్పున 54 మంది విజేతలకు మొత్తం రూ. 16.30 లక్షల నగదును అందచేయనున్నట్లు వెల్లడించారు. 28న రెండు పళ్ల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ. 20 వేలు, 29న నాలుగు పళ్ల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 40 వేలు, రూ.30 వేలు, రూ. 25 వేలు, 30వ తేదిన ఆరు పళ్ల విభాగంలో ప్ర మ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 45 వేలు, రూ.35 వేలు, రూ. 30 వేలు, 31 వ తేదిన న్యూ క్యాటగిరి విభాగం లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 65 వేలు, రూ. 55 వేలు, రూ. 45 వేలు, ఫిబ్రవరి 1వ తేదిన జూనియర్స్ విభాగంలో రూ. 80 వేలు, రూ. 65 వేలు, రూ. 45 వేలు, ఫిబ్రవరి 3 వ తేదిన సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, 4 వ, 5 వ బహుమతులుగా రూ. 1.25 లక్షలు, రూ. 1 లక్ష, రూ. 80 వేలు, రూ. 60 వేలు, రూ. 50 వేలు చొప్పున ఎడ్ల యజమానులకు అందజేస్తారని తెలిపారు.

జాతీయస్థాయి ఎద్దుల బలప్రదర్శనకు సిద్ధమైన సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ /కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 28-02-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 28-02-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతలు / కో అప్లికెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ సాయి రత్న ఎంటర్‌ప్రైజెస్, ఫాల్ జి బ్రిక్స్ ఇండస్ట్రీ, ప్రొ॥ శ్రీమతి పులివర్తి అనురాధ, భర్త : రత్నబాబు, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా – 522403. **తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి పులివర్తి అనురాధ,** భర్త : రత్న బాబు, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా – 522403. **2) శ్రీ పులివర్తి రత్నబాబు,** తండ్రి : వెంకట స్వామి, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా – 522403. **3) శ్రీమతి పులివర్తి అనురాధ,** భర్త : రత్నబాబు, 2-167, పెదకూరపాడు, గుంటూరు – 522402. **4) శ్రీ పులివర్తి రత్నబాబు,** తండ్రి : వెంకటస్వామి, 2-167, పెదకూరపాడు, గుంటూరు – 522402

బకాయి మొత్తం : ది. 31-12-2024 నాటికి రూ. 3,24,75,849.20/- (అక్షరాలా మూడు కోట్ల ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

విక్రయించాల్సిన స్థిరమైన సురక్షితమైన ఆస్తుల వివరాలు :

ఆస్తి నెం. 1 : 1) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.04 1/2 సెంట్లు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1బి1 వద్ద ఎకరా 0.23 సెంట్లు మొత్తం రెండు నెంబర్లు కలిపి ఎకరా 0.27 1/2 సెంట్లు లేదా 1331 చ॥గజాల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం డి.నెం. 8-1ఎ3ఎ వద్ద 1331 చ॥గజాల విస్తీర్ణంలోని ఖాళీ కమర్షియల్ స్థలము. (అనగా తహసీల్దార్ సర్టిఫికేట్ ప్రకారం స్పెషల్ రిజిస్ట్రర్. నెం. 683/2014 (ప్రకారం) **హద్దులు : తూర్పు :** తిప్పబోయిన చిన్నమ్మ గారిస్థలము, **పడమర :** పులివర్తి అనురాధ గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** కడియం పెద్దఅబ్బాయి గారి స్థలము.

2) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గజాల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **పడమర :** తమ్ముల రంగమ్మ గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. బోదె కెనాల్ స్థలము.

3) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద 80.33 చ॥గజాల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పులివర్తి తులసీబాయమ్మ గారి స్థలము, **పడమర :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. బోదె కెనాల్ స్థలము.

4) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద 80.50 చ॥గజాల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **పడమర :** తుమ్మల రంగమ్మ గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. బోదె కెనాల్ స్థలము.

5) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.04 1/2 సెంట్లు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1బి1 వద్ద ఎకరా 0.23 సెంట్లు మొత్తం రెండు నెంబర్లు కలిపి ఎకరా 0.27 1/2 సెంట్లు లేదా 1331 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం డి.నెం. 8-1ఎ వద్ద 1331 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ కమర్షియల్ స్థలము. (అనగా తహసీల్దార్ సర్టిఫికేట్ ప్రకారం స్పెషల్ రిజిస్ట్రర్. నెం. 683/2014 (ప్రకారం) **హద్దులు : తూర్పు :** తిప్పబోయిన చిన్నమ్మ గారిస్థలము, **పడమర :** ఫిరోజి గుడి భూమి, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** కడియం పెద్దఅబ్బాయి గారి స్థలము.

రిజర్వు ధర : రూ. 5,51,69,000/- ధరావత్తు : రూ. 55,16,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 2,00,000/-

ఆస్తి నెం. 2 : పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1బి1 వద్ద 175 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. **హద్దులు : తూర్పు :** 24 అ॥ వెడల్పు బజారు, **పడమర :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **ఉత్తరం :** అంకమ్మ రావు గారి స్థలము, **దక్షిణం :** తిప్పబోయిన చిన్నమ్మ గారి స్థలము.

**రిజర్వు ధర : రూ. 30,91,450/- ధరావత్తు : రూ. 3,09,145/- బిడ్